విద్య మా హక్కు
సర్వశిక్షా అభియాన్ AP
అందరూ చదవాలి అందరూ ఎదగాలి

Sarva Shiksha Abhiyan,
Govt. of Andhra Pradesh.

# కస్తూరి పూలు

## కేజీబీవీ పూర్వ విద్యార్థినుల విజయగాథలు








# KASTURI FLOWERS

## SUCCESS STORIES OF KGBV ALUMNI
(ENGLISH & TELUGU)

# కస్తూరి పూలు

## కేజీబీవీ పూర్వ విద్యార్థినుల విజయగాథలు

సర్వశిక్షా అభియాన్, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం.

# KASTURI FLOWERS

## SUCCESS STORIES OF KGBV ALUMNI
(ENGLISH & TELUGU)

Sarva Shiksha Abhiyan,
Govt. of Andhra Pradesh.

విద్య మా హక్కు

సర్వశిక్షా అభియాన్ AP

అందరూ చదవాలి అందరూ ఎదగాలి



## ముఖ్య సలహాదారులు

**శ్రీ ఆదిత్యనాథ్ దాస్, ఐఏఎస్**
ప్రత్యేక ప్రధాన కార్యదర్శి,
విద్యాశాఖ, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం.

**శ్రీ జి. శ్రీనివాస్, ఐఏఎస్**
రాష్ట్ర ప్రాజెక్టు డైరెక్టర్,
సర్వశిక్షా అభియాన్, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం.

## సలహాదారులు

**టి. గురుమూర్తి**
అడిషనల్ ప్రాజెక్టు డైరెక్టర్, ఎస్ఎస్ఏ.

**డి. మధుసూదన రావు**
అడిషనల్ ప్రాజెక్టు డైరెక్టర్, ఎస్ఎస్ఏ.

**కె. నాగేశ్వరరావు**
జాయింట్ సెక్రటరీ, కేజీబీవీ.

**బి. కృష్ణమోహన్**
స్టేట్ సీఎంఓ, ఎస్ఎస్ఏ.

## రచన, కూర్పు, సమన్వయం

**వేంపల్లె షరీఫ్**
మీడియా సలహాదారు, సర్వశిక్షా అభియాన్,
అమరావతి.

## ఇంటర్వ్యూలు

**పఠాన్ మహమ్మద్ ఖాన్**
అసిస్టెంట్ ఏఎమ్ఓ(ఉర్దూ),
సర్వశిక్షా అభియాన్, చిత్తూరు.

## అనువాదం

**సీహెచ్. సౌమ్య శ్రుతి**
సీనియర్ జర్నలిస్టు, విజయవాడ.

**డా. ఎస్.వి. లక్ష్మణరావు**
స్టేట్ సీఎంఓ కన్సల్టెంట్,
సర్వశిక్షా అభియాన్, అమరావతి.

## సహకారం

**సునీల్ ఖైరిశెట్టి**
జర్నలిస్టు, విజయవాడ.

**గుంటుపల్లి మాధవి, ఎంబీఏ**
సర్వశిక్షా అభియాన్, అమరావతి.

**సి. రాజేశ్వరి**
జీసీడీవో, కర్నూలు.

## బొమ్మలు

**మోహన్**

## కవర్ అండ్ డిజైన్

**పి. శ్రీనివాస్,**
సర్వశిక్షా అభియాన్, ఆమరావతి.

## Chief Advisors

**Sri Aditya Nath Das, IAS**
Special Chief Secretary
Education Department,
Govt. of AP.

**Sri G. Srinivas, IAS**
State Project Director
Sarva Shiksha Abhiyan,
Govt. of AP.

## Advisors

**T. Guru Murthy**
Addl. State Project Director, SSA.

**D. Madhusudana Rao**
Addl. State Project Director, SSA.

**K. Nageswara Rao**
Joint Secretary, KGBV.

**B. Krishna Mohan**
State CMO, SSA.

## Writing, Editing, Co-ordination

**Vempalle Shareef**
Media Consultant, Sarva Shiksha Abhiyan,
Amaravati.

## Interviews

**Pathan Mohammed Khan**
Asst. AMO(Urdu),
Sarva Shiksha Abhiyan, Chittoor.

## Translation

**Ch. Sowmya Sruthi**
Sr. Journalist, Vijayawada.

**Dr. S.V. Lakshmana Rao**
State CMO Consultant,
SSA, Amaravati.

## Cover & Design

**P. Srinivas**
Sarva Shiksha Abhiyan,
Amaravati.

## Assistance

**Sunil Byrisetti**
Journalist, Vijayawada.

**Guntupalli Madhavi, MBA**
Sarva Shiksha Abhiyan,
Amaravati.

**C. Rajeswari**
GCDO, Kurnool.

## Illustrations

**Mohan**



# Fragrance of Kasturi flowers

Kasturba Gandhi Balika Vidyalayas (KGBVs) are boon to Girl children. Its establishment has wiped out the dependancy of girls on others for their education. KGBVs not only providing free books, uniforms, quality food, shelter, monthly sanitary napkins but also safeguard in every aspect. KGBV girls apart from education should also merit in all other fields. So we are providing training in vocational, self defence courses.

KASTURI Magazine is a unique intervention in the country started to develop creativity among girl children.

Most of the parents conducting marriage to their girl children soon after completing 10th class. To avoid this, organized awareness programmes such as '10 tarvata pellikadu 11va taragati'. Apart from this, intermediate education will be started next year in KGBVs.

The success stories in this book stands as evidence for the efforts in developing KGBVs as ideal in the country under the directions of hon'ble Chief Minister Nara Chandrababu Naidu. I conclude by appreciating the attempt of Sarva Shiksha Abhiyan State Project Office.

**– Ganta Srinivasa Rao**

Hon'ble Minister for HRD,
Govt. of Andhra Pradesh.

# కస్తూరి పూల పరిమళాలు

కస్తూర్బాగాంధీ బాలికా విద్యాలయాలు ఆడపిల్లల పాలిట వరాలు. వీటిని ప్రారంభించిన తర్వాత ఆడపిల్లలు చదువుకోసం ఇంకొకరి మీద ఆధారపడాల్సిన అగత్యం లేకుండా పోయింది. ఉచిత పుస్తకాలు, దుస్తులు, భోజనం, వసతి, నెలనెలా శానిటరీ న్యాప్‌కిన్లు ఒక్కటని కాదు.. ప్రతి విషయంలోనూ ఆడపిల్లలకు కేజీబీవీలు అండగా నిలుస్తున్నాయి.

ఒక్క చదువులోనే కాకుండా ఇతర అన్ని రంగాల్లోనూ కేజీబీవీ విద్యార్థినులు మెరుగ్గా ఉండాలి. అందుకే వృత్తి విద్యాకోర్సుల్లోనూ, ఆత్మరక్షణ విద్యలోనూ శిక్షణ ఇప్పిస్తున్నాం. ఆడపిల్లల్లో సృజనాత్మక శక్తిని పెంచేందుకు దేశంలోనే ఎక్కడా లేని విధంగా 'కస్తూరి' వంటి వినూత్నమైన పత్రికను నడుపుతున్నాం.

చాలామంది తల్లిదండ్రులు ఆడపిల్లలకు పదవ తరగతి తర్వాత పెళ్లి చేసేస్తున్నారు. ఇలా జరగకుండా ఉండేందుకు ఆడపిల్లలకు 'పది తర్వాత పెళ్లి కాదు పదకొండో తరగతి" వంటి చైతన్య కార్యక్రమాలను నిర్వహిస్తున్నాం. అంతేకాదు కేజీబీవీల్లో వచ్చే ఏడాది నుంచి ఇంటర్మీడియెట్ విద్యను ప్రవేశపెడుతున్నాం.

గౌరవ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గారి దిశానిర్దేశంలో రాష్ట్ర కేజీబీవీలను దేశంలోనే ఆదర్శంగా తీర్చిదిద్దబోతున్నాం అని చెప్పడానికి ఈ పుస్తకంలోని విజయగాథలే సాక్ష్యం. రాష్ట్ర సర్వశిక్షా అభియాన్ చేస్తున్న ఈ ప్రయత్నాన్ని మెచ్చుకుంటున్నాను.

**– గంటా శ్రీనివాసరావు**

మానవ వనరుల అభివృద్ధి శాఖ మంత్రి,
ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం.



# Our Girl Students are Inspiring stars

Success stories in this Kasturi Poolu proved that the girl students in KGBVs are not lower to any other. These girls with effective utilization of facilities offered in government schools build way for their bright future.

Success of those girls should inspire all other students. Some of the drop outs and Out of school children are also secured top positions studying in KGBVs. This book is an example to prove that wonders can be created with few directions to such girls.

These are only a few examples. There are lot of such jewels. I reco mmend Sarva Shiksha Abhiyan for collecting such other stories and keep it accessible to the public in a book form.

**- Aditya Nath Das**
Special Chief Secretary
Education Department ,
Govt. of Andhra Pradesh.

# ఈ విద్యార్థినులు స్ఫూర్తి దీపికలు

కేజీబీవీల్లో చదువుకున్న విద్యార్థినులు వేరెవరికీ తీసిపోరని ఈ కస్తూరి పూల విజయగాథలు నిరూపించాయి. ప్రభుత్వ పాఠశాలల్లో అందిస్తున్న సౌకర్యాలను చక్కగా వినియోగించుకున్న ఈ విద్యార్థినులు భవిష్యత్తుకు పూల బాటలు వేసుకున్నారు.

ఆ పిల్లల విజయం విద్యార్థులందరికీ స్ఫూర్తి కావాలి. కస్తూర్బా పాఠశాలల్లో చదువుకుని ఉన్నత స్థానానికి ఎదిగిన వారిలో ఒకప్పటి డ్రాపవుట్లు, బడి బయట పిల్లలు ఉన్నారు. అంటే వారికి కాస్త దిశానిర్దేశం చేస్తే చాలు అద్భుతాలు చేస్తారనడానికి ఈ పుస్తకమే ఒక ఉదాహరణ.

ఇవి మచ్చుకు కొన్ని మాత్రమే. ఇలాంటి మట్టిలో మాణిక్యాలు ఇంకా చాలా ఉన్నాయి. వారి జీవిత గాథలను కూడా సేకరించి ఇలా పుస్తకంగా వేసి అందరికీ అందుబాటులో ఉంచాలని రాష్ట్ర సర్వశిక్షా అభియాన్ అధికారులను కోరుతున్నాను.

**– ఆదిత్యనాథ్ దాస్**
ప్రత్యేక ప్రధాన కార్యదర్శి,
విద్యాశాఖ, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం.



# Pride of our Children

Andhra Pradesh Sarva Shiksha Abhiyan Proudly introducing this book. No exaggeration or false information in these stories. The inspirational life of these marginalized children placed before you in simple and true spirit.

Your eyes will become wet with tears while reading the stories. You may feel angry to see the hurdles even in these development era to educate girl children. Not only this, you will feel great respect towards the services offered by KGBVs. Everyone should appreciate state and Central govts for running such vidyalayas for Girl Child Education.

These stories were actually published in series in India's first Girl students' bimonthly magazine 'KASTURI' of AP SSA. The team regularly in touch with concerned district officials and collected the information of KGBV Alumni, interviewed them and provided to the readers, taking the responsibility the same were brought as a bunch. I appreciate the 'Kasturi' team for bringing out this book successfully. I wish for collection of such other success stories and inspire more girl children to attain higher positions. Thank you.

**– G. Srinivas, IAS**
State Project Director,
Sarva Shiksha Abhiyan, Andhra Pradesh.

# ఈ పిల్లలను చూస్తే గర్వంగా ఉంది

ఆంధ్రప్రదేశ్ సర్వశిక్షా అభియాన్ సగర్వంగా ఈ విజేతల జీవితాలను పరిచయం చేస్తోంది. ఇందులో ఎలాంటి బడాయిలు లేవు... కావాలని చెప్పుకున్న గొప్పల్లేవు. చాలా నిరాడంబరంగా నిజాయితీగా ఈ పేదపిల్లల స్ఫూర్తిని ఉన్నదున్నట్టుగా మీకు అందిస్తున్నాం.

ఇవి చదువుతుంటే కన్నీళ్లు వస్తాయి. ఇప్పటికీ ఈనాటికీ ఆడపిల్లలు చదువుకోసం ఇన్ని పాట్లు పడాలా... అని కోపం కూడా వస్తుంది. అంతేకాదు, కస్తూర్బాగాంధీ బాలికా విద్యాలయాలు చేస్తున్న సేవ పట్ల విపరీతమైన గౌరవ భావం కలుగుతుంది. కాసేపు అన్ని విషయాలను పక్కన పెట్టి ఆడపిల్లల చదువు కోసం ఇంత మంచి పాఠశాలలను నడుపుతున్నందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను ప్రతి ఒక్కరూ అభినందించాలి.

ఇవన్నీ సర్వశిక్షా అభియాన్ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం తరపున వెలువడుతున్న భారతదేశ తొట్టతొలి బాలికల ద్వైమాస విద్యా పత్రిక 'కస్తూరి'లో వరుసగా ప్రచురితమయ్యాయి. ఆయా జిల్లాల అధికారులను సంప్రదించి ఎప్పటికప్పుడు పూర్వ విద్యార్థినుల వివరాలు తెలుసుకుని వారిని ఇంటర్వ్యూ చేసి పుస్తకంగా తీసుకొచ్చి పాఠకులకు అందించినందుకు మా 'కస్తూరి' పత్రిక టీమ్‌కు ప్రత్యేకంగా అభినందనలు.

ఈ ప్రయత్నం ఇలాగే కొనసాగాలని, మరింత మంది ఆడపిల్లలు ఈ పుస్తకం ద్వారా స్ఫూర్తి పొంది మరెన్నో ఉన్నత శిఖరాలు అందుకోవాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను. ధన్యవాదాలు.

**– జి. శ్రీనివాస్, ఐఏఎస్**
**స్టేట్ ప్రాజెక్టు డైరెక్టర్, సర్వశిక్షా అభియాన్,**
**ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం.**

# CONTENTS


| S.No. | TITLE | NAME | PAGE | PHOTO |
|---|---|---|---|---|
| 01. | How KGBV Changed My Life | Syed Asiya | 10 |  |
| 02. | నా జీవితాన్ని మలుపు తిప్పిన కేజీబీవీ | సయ్యద్ ఆసియా | 12 | |
| 03. | Vijaya Lingamma M.B.B.S. | Vijaya Lingamma | 14 |  |
| 04. | విజయ లింగమ్మ M.B.B.S. | విజయ లింగమ్మ | 16 | |
| 05. | Dropout Child to A Powerful Consitable | Lakshmi | 18 |  |
| 06. | డ్రాపౌట్ నుంచి ఎక్సైజ్ కానిస్టేబుల్ దాకా...! | లక్ష్మి | 20 | |
| 07. | This Lady Teacher Looks Familiar, Right! | Anjulamma | 22 |  |
| 08. | ఈ టీచరమ్మను ఎక్కడో చూసినట్టు లేదూ! | అంజులమ్మ | 24 | |
| 09. | Schooling is Joyful Learning | Sulochana | 26 |  |
| 10. | కూలి చేయడం కన్నా చదువుకోవడమే సులువైంది | సులోచన | 28 | |
| 11. | Dream of becoming police fullfilled | Anjali | 30 |  |
| 12. | పోలీస్ అవ్వాలనే కోరిక నెరవేరింది | అంజలి | 32 | |

# How KGBV CHANGED MY LIFE

Here is the story of a successful KGBV student who now works as a Software Developer




*"KGBV has played a phenomenal role in changing my life and fate at once and for all. It's a big story but I will share it with you since 'Kasturi' has come to me with an intention to inspire many such young girls."*

My name is Syed Asiya. I am born to father Moulali and mother Rehmath, belonging to Nandipadu in Sri Potti Sriramulu Nellore district. My parents are tailors and tailoring charges is the only source of income for our family. I have a younger brother and we are raised in a proper orthodox Muslim family that follows the tradition of burkha.

In 1998, when I am five-years-old, my father got me admitted in 1 st class in Mandal Parishad School in our village. I completed class 5 and joined Zilla Parishad High School to continue my education. But after studying class 8, my parents insisted me to quit school and stay at home. On the other hand, my mother told me to study the holy book Quran and Hadis. Not just me but most of the girls born in our community are forced to quit education after attaining a certain age.

At first, it was okay with me to sit at home and spend time in religious studies. But, I grew more anxious when I saw my friends and other children of my age going to school. I didn't feel comfortable sitting at home. Then, I decided to talk to my parents about my interest. It took me a nice three months time to pool up the courage to tell my father that I want to go to school and resume studies.

My father Moulali, though initially reluctant, later expressed his fear for my security at school. "I want you to get educated but I am concerned about your safety. I don't like you to go to a co-education school. I will inquire about girls-

only schools and will join you there," he said. I am more than happy about his decision because all I want is to just go to school.

At the same time, my father come to know about KGBV School established in our village and immediately joined me there. That is how my dream of going to school became a reality and my life took a happy turn.

## Education in KGBV

After joining the institution, I did not look back. I worked hard and scored 519 marks in class 10 public examinations. I stood topper of not only the school but also in the entire mandal. I instantly became famous for the meritorious performance. My parents shed happy tears and have encouraged me to study further. My hard work succeeded in changing the conventional mindsets of my parents, which is something that I am proud of.

## Poor at Mathematics

I am really bad at doing Mathematics. Until class 8, I was really afraid of Maths problems. A student like me was able to score the highest marks in the entire mandal and the credit goes to the teachers at KGBV. I scored cent per cent marks in Mathematics as well. The teachers helped me how to approach a mathematics problem and taught me skills to ace the subject. Also, I would specially offer my thanks to English teacher Khadarunnisa.

## Joining of Intermediate

While we are still confused about continuing with Intermediate education, a notification from District Rural Development Agency (DRDA) about offering scholarships to meritorious students of government schools was released. The notification came across as a boon. Immediately without wasting any time, I applied for it and got selected. That is how I got to join a private college in Nellore for free of cost. I took Mathematics group and secured 892 marks for a total of 1000. Continuing the same spirit, I appeared for EAMCET exam and got a good rank. I then joined MeRITS College of



**Muslim minorities are way too backward than anyone else when it comes to education. Majority of girls are deprived of education after high school. It is high time that we all come together to bring change in the mindsets of conventional families about educating girls.**

Engineering in Udayagiri. I finished B.Tech with Electrical and Communication Engineering.

## My First Job

After completing my Engineering in 2015, I was selected as a web developer in a Hyderabad based software company 'MIZPAH SOFT'. In 2016, I am promoted as a senior web developer.

## Need for change in the mindsets of Muslim community

What I personally feel is that Muslim minorities are way too backward than anyone else when it comes to education. Majority of girls are deprived of continuing secondary education. It is high time that we all come together to bring change in the mindsets of conventional families about educating girls. Due to poverty, societal restrictions, and security reasons, parents are unwilling to send their children to schools. Even boys are made to go to work from a tender age. Parents and family members should encourage children to get educated.

## KGBVs offer Corporate Level Education

Today, KGBVs are more equipped and are nurturing many students with quality. It is on par with any corporate institutes. Muslim families should understand this and make use of the opportunities.

## Feeling happy to know that I too am an inspiration

When 'Kasturi' contacted me, I felt very happy. I never knew that I could be an inspiration too. Today, everything that I am is just because of KGBV and I owe my success to it.

## Will do my bit to KGBV

It is my responsibility to pay back to KGBV for all the confidence and discipline it instilled in me. All that I can do is to go and spend some time with the students studying there and talk to drop-out children to make them continue their education. ◈

# నా జీవితాన్ని మలుపు తిప్పిన
# కేజీబీవీ

## సాఫ్ట్‌వేర్ ఇంజనీర్‌గా స్థిరపడ్డ పూర్వ విద్యార్థిని ఆసియా అంతరంగం



*అవును నా జీవితాన్ని మలుపు తిప్పింది కేజీబీవీనే. అదంతా చెప్పాలంటే పెద్ద కథ. అయినా చెబుతాను. మీరు (కస్తూరి ప్రతినిధి) నన్ను వెతుక్కుంటూ వచ్చారుగా.*

♦♦♦

నా పేరు సయ్యద్ ఆసియా. మాది శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లాలో ఉన్న నందిపాడు. నాన్న పేరు మౌలాలి. అమ్మ రహమత్. ఇద్దరూ దర్జీలే(ట్రైలర్‌లే). వాళ్లకొచ్చే కుట్టుకూలే మా కుటుంబానికి జీవనాధారం. నాకు ఓ తమ్ముడు ఉన్నాడు. మాది ముస్లింలలో సంప్రదాయ కుటుంబం. 'పర్దా' తదితర సంప్రదాయాలను కచ్చితంగా పాటిస్తాం.

1998లో అనుకుంటా నాకు ఐదేళ్లప్పుడు మా నాన్న నన్ను మా ఊళ్లోనే ఉన్న మండల పరిషత్ స్కూల్లో చేర్చారు. అప్పుడు ఎల్‌కేజి, యుకేజి వంటివి ఏమీ లేవు. డైరెక్టుగా ఒకటో తరగతే. అక్కడ ఐదేళ్లు గడిచింది. అంటే నేను ఐదో తరగతికి వచ్చాను. తర్వాత ఊళ్లోనే నన్ను జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చేర్చారు.

అక్కడ ఎనిమిదో తరగతి వరకు చదువుకున్నాను. ఆడపిల్ల ఇక చదవాల్సిన అవసరం లేదని అమ్మానాన్న అభిప్రాయం. చదువు మానేయమన్నారు. మానేశాను. ఇంట్లోనే ధార్మిక విద్య, ఖురాన్, హదీస్ చదువుకుంటే చాలని అమ్మానాన్నలు చెప్పారు. ఒక్క మా అమ్మానాన్నే కాదు చాలామంది ముస్లిములు ఇలానే ఆలోచిస్తారు.

మానేసేటప్పుడు పెద్ద అనిపించలేదు కానీ తర్వాత మాత్రం నాకు చాలా బాధ అనిపించింది. నా కళ్లముందే నా స్నేహితులు స్కూలుకు వెళ్తుండటం నేను ఇంటి దగ్గరే ఉండటం ఇవన్నీ నాకు బాగనిపించలేదు. నాకూ చదువుకోవాలని ఉంది. ఆ విషయం ఇంట్లో చెప్పడానికి నాకు మూడు నెలలు పట్టింది. మూడు నెలల తర్వాత నేను అలా అడగడంతో నాన్న ఆలోచనలో పడ్డారు.

"నిన్ను చదివించాలని నాకూ ఉంది. కానీ కాలం

బాగా లేదు కదా తల్లీ. ఒకపని చేద్దాం.. అంతా ఆడపిల్లలున్న స్కూల్లో అయితే బావుంటుంది. అక్కడ వేయడానికి ప్రయత్నిస్తా. నువ్వు అబ్బాయిలతో కలసి చదువుకోవడం నాకు ఇష్టం లేదమ్మా..” అన్నారు నాన్న.

నాకిప్పుడు ఆలోచిస్తే అర్థమవుతోంది. “అప్పుడు నాన్నకు నా చదువు పట్ల వ్యతిరేకత లేదు. నా భద్రత పట్ల భయం ఉంది. ఆ భయం వల్లే నన్ను చదువు మాన్పించారు.”

నాన్న అలా అన్నప్పుడు నేనేమీ ఆలోచించకుండా “మీ ఇష్టం” అన్నాను. నాన్నకు ఎలాగో ఆ సమయంలోనే మా ఊళ్లో బాలికల కోసం ప్రత్యేకంగా ఉన్న కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం (కేజీబీవీ) గురించి తెలిసింది. అప్పుడే నా జీవితం మలుపు తిరిగింది. ఆగిపోయిన చదువు మళ్లీ కేజీబీవీల రూపంలో పట్టాలెక్కింది.

### కేజీబీవీలో చదువు

కేజీబీవీలో చేరిన తర్వాత ఇంక నేను వెనుదిరిగి చూళ్లేదు. అక్కడే పదో తరగతి వరకు చదువుకున్నాను. పదో తరగతిలో 519 మార్కులు సాధించి స్కూల్‌కే కాకుండా మండలానికే ఫస్ట్ వచ్చాను. ఇక నా పేరు మండలమంతా మారుమోగింది. మా అమ్మానాన్నల ఆనందానికి హద్దు ల్లేకపోవడంతో వారి కళ్ల నుంచి ఆనంద బాష్పాలు వచ్చాయి. ఎనిమిదితో చదువు ఆపేయమన్న వాళ్ల ఆలోచనా ధోరణి ఇంక మారిపోయింది. “అమ్మా నువ్వు బాగా చదువు కోవాలి” అని చెప్పి ప్రోత్సహించడం మొదలుపెట్టారు.

### లెక్కల్లో పూర్

నిజానికి నేను లెక్కల్లో చాలా పూర్. ఎనిమిదో తరగతి వరకు లెక్కలంటే పారిపోయేదాన్ని. అలాంటిది టెన్త్‌కు వచ్చేసరికి లెక్కల్లో కూడా క్లాస్ ఫస్ట్ వచ్చానంటే ఆ క్రెడిట్ అక్కడున్న కేజీబీవీ టీచర్లకే దక్కుతుంది. అనవసరమైన భయం లేకుండా సులువుగా లెక్కలు ఎలా చేయొచ్చో కేజీబీవీలో ఉన్న టీచర్లు చెప్పారు. అలాగే ఇంగ్లీష్ టీచర్ ‘ఖాదరున్నీసా’ మేడమ్‌ను కూడా మరువలేను.

### ఇంటర్‌లో చేరడం ఎలా?

పదో తరగతి పాసయ్యాక ఏం చేయాలని ఆలోచిస్తున్న టైంలో డిస్ట్రిక్ట్ రూరల్ డెవలప్‌మెంట్ ఏజెన్సీ(డీఆర్‌డీఏ) వాళ్లు ఒక నోటిఫికేషన్ ఇచ్చారు. గవర్నమెంటు స్కూల్లో చదువుకుంటూ మంచి మార్కులు తెచ్చుకున్నవాళ్లకు ఇంటర్‌లో ఫ్రీ సీటు ఇప్పిస్తామని. ఇంకేముంది అప్లయ్ చేశాను. నెల్లూరులోని ఓ ప్రయివేటు కాలేజీలో ఎంపీసీ గ్రూపు తీసుకుని చదివాను. రెండేళ్లకుగాను వెయ్యికి 892 మార్కులు సాధించాను. అదే స్ఫూర్తితో ఎంసెట్ రాశాను. మంచి ర్యాంకు రావడంతో ఉదయగిరిలోని మెరిట్స్ ఇంజనీరింగ్ కళాశాలలో సీట్ వచ్చింది. ఈసీఈ బ్రాంచి తీసుకుని బీటెక్ పూర్తి చేశాను.

### ఉద్యోగ జీవితం ప్రారంభం

2015లో బీటెక్ పూర్తి కాగానే హైదరాబాద్‌లోని “MIZPAH SOFT” అనే సాఫ్ట్‌వేర్ కంపెనీలో ఉద్యోగం వచ్చింది. ఆ కంపెనీలో “వెబ్ డెవలపర్”గా పని చేశాక 2016లో “సీనియర్ వెబ్ డెవలపర్”గా ప్రమోషన్ లభించింది.

### ముస్లింలలో చైతన్యం రావాలి

ముస్లిం మైనార్టీలు విద్యాపరంగా చాలా వెనుకబడి ఉన్నారు. బాలికలైతే ఏడెనిమిది తరగతులతోనే చదువు ఆపేస్తున్నారు. విద్యార్థినుల తల్లిదండ్రులలోని అభద్రతా భావం, పేదరికం, సంప్రదాయ కట్టుబాట్లు ఇందుకు కారణం. ముస్లింలలోని మగపిల్లలు కూడా చిన్నప్పటి నుంచే ఏదో పనుల్లో కుదురుకుని డబ్బులు సంపాదించే ప్రయత్నం చేస్తున్నారు. విద్యాపరంగా ముందుకెళ్లలేకపోతున్నారు. సంప్రదాయాలు పాటిస్తూనే పిల్లలను చదివించే బాధ్యతను తల్లిదండ్రులు తీసుకోవాలి.

### కార్పొరేట్‌కు దీటైన కేజీబీవీలు

నేను చదువుకుంటున్నప్పటి కంటే ఇప్పుడు కేజీబీవీలు మరింతగా అభివృద్ధి అయ్యాయి. కార్పొరేట్ పాఠశాలలకు ఏమాత్రం తీసిపోవడం లేదు. ముస్లిం కుటుంబాలు ఈ విషయాన్ని అర్థం చేసుకుని తమ పిల్లలను కేజీబీవీల్లో చేర్చి అక్కడి సేవలను పూర్తిగా వినియోగించుకోవాలి.



**ముస్లిం మైనార్టీలు విద్యాపరంగా చాలా వెనుకబడి ఉన్నారు. బాలికలైతే ఏడెనిమిది తరగతులతోనే చదువు ఆపేస్తున్నారు. విద్యార్థినుల తల్లిదండ్రులలోని అభద్రతా భావం, పేదరికం, సంప్రదాయ కట్టుబాట్లు ఇందుకు కారణం. సంప్రదాయాలు పాటిస్తూనే పిల్లలను చదివించే బాధ్యతను తల్లిదండ్రులే తీసుకోవాలి.**

### నేను కూడా ‘స్ఫూర్తే’ అంటే ఆనందమే

కేజీబీవీలో చదువుకుని సాఫ్ట్‌వేర్ ఇంజనీర్‌గా ఉద్యోగం చేస్తున్నానని తెలుసుకుని ఇంటర్వ్యూ కోసం వచ్చిన ‘కస్తూరి’ బృందానికి ధన్యవాదాలు. నేను కూడా పిల్లలకు స్ఫూర్తిగా నిలవగలనని ఇప్పటి వరకు నాకూ తెలియదు.

### బడి రుణం తీర్చుకుంటా

నాకు మంచి విద్యను అందించడంతో పాటు నాలో ఆత్మవిశ్వాసం నింపిన కేజీబీవీ రుణం తీర్చుకుంటాను. త్వరలోనే కేజీబీవీలకు వెళ్లి పిల్లలకు చదువు ఎంత ముఖ్యమో వివరిస్తాను. డ్రాపౌట్ పిల్లలను కలిసి వాళ్ల తల్లిదండ్రులను ఒప్పించి కేజీబీవీల్లో చేర్పిస్తాను. ఉంటాను. ■

# VIJAYA LINGAMMA

M.B.B.S.



***There are 53 KGBVs in Kurnool district alone. Every year, about 10,000 students are studying across these institutions. Most of the students have pursued higher education and earned good scores. 'Kasturi' team has met a few KGBV alumni who are studying medicine and are about to become doctors, to serve the community. One among such students is Vijaya lingamma, who is currently pursuing her medicine. Let us know her story in her own words.***

My name is Vijayalingamma. I hail from Bommireddypalle near Veldurthi in Kurnool district. My father Bhaskaraiah used to work at Chennai and send home money on a monthly basis. My mother Padmavati used to look after the family. When I am at the age of six, my mother passed away. Then, my father returned to our home and started working at our four-acre farm. But, farming in Rayalaseema is not easy. We had to put up with several hardships including financial crisis.

I studied until class 7 at MPUP School in our village. To study higher classes, I need to go to Veldurthi, which is far away from my home. All my relatives and neighbours suggested that I discontinue studies and go to work, before my father could get me married. However, my father wanted me to continue my studies. Due to difficulty in travelling to Veldurthi every day, I lost hope in continuing my education.

But, my father's sister Ramalakshmi came to my rescue at that time. She spoke to CRT madam Sumalatha at KGBV in Bandi Atmakur and got my admission. I started to worry about my father. He is left alone at home to work in the farm and cook for himself. I felt bad about his plight. But he was very encouraging and assured me to concentrate on my studies. Meanwhile, my grandmother came forward to help my father at home.

The atmosphere at KGBV Bandi Atmakur is very similar to that of my home. I overcame my fear and tried to work hard for scoring marks. The staff at KGBV was very encouraging and tried to ignite focus in me. The weekly and monthly tests conducted by the institution helped me to analyse better about my negative points. I scored 10 points in the class 10 examination. For my meritorious performance, the project director of Sarva Shiksha Abhiyan awarded me with a certificate of achievement.

Later, I wanted to join IIIT but unfortunately, no KGBV students were given seats. I was disappointed about this and my father, who wanted to see me as an Agricultural Officer too, was upset about it. But I always had liking towards Mathematics. Also, I believed that medicine is not for people like me, who are financially weak.

However, I decided to go ahead with Science group and with that encouragement, I secured 114th rank in APRJC test. I joined Intermediate with Bi.P.C. group at Banawasi APRJC. Like how KGBV guided us, APRJC too offered me free education. I worked with passion and scored 954 marks out of 1000.

After Intermediate got 15,000 rank in EAMCET in the first attempt. I decided to go for long term coaching. The same thing i told to my father.



**The atmosphere at KGBV Bandi Atmakur is very similar to that of my home. I overcame my fear and tried to work hard for scoring marks. The staff at KGBV was very encouraging and tried to ignite focus in me. I scored 10 points in the class 10 examination.**

Father enquired the estimation and come to know by a friend that it is Rs. 70, 000/- and waited for a while. The crop loan amount in our home used for my coaching and went for loan from others for crop. He does not want me to know his difficulties.

I went to an institute in Madhapur, Hyderabad for coaching and secured 11267 rank in NEET examination and 751st rank in APEAMCET. I also appeared for Telangana EAMCET where I got 451st rank. I was very happy that my hard work paid off and my father's hard earned money was put to use. Finally, I joined Kurnool Government Medical College and am about to fulfil my father's dream.

## Will serve rural people

I will continue to display the same amount of discipline and dedication throughout completing my course. After becoming a doctor, I will go back to rural places and serve downtrodden communities. I am very knowledgeable about the problems of people in rural village and would do my best to help them.

## I owe KGBV everything

I cannot forget my teachers of discipline, dedication and confidence in me. My father always remarks that KGBV substituted the loss of my mother in my life, which is indeed true. I cannot explain in words how helpful KGBVs are for people like me. I am glad to know that many students of KGBV are now in good position. Also, it is a very beneficial move for the young girls to continue higher education with KGBV, as they are starting Intermediate sections soon. I wish to see more number of success stories about KGBV alumni, which will be very encouraging and inspirational. ◈

# విజయ లింగమ్మ
M.B.B.S.



*కర్నూలు జిల్లాలో 53 కేజీబీవీలు ఉన్నాయి. ఏటా 10వేల మందికి పైగా విద్యార్థినులు ఇక్కడ చదువుకుంటున్నారు. పదవ తరగతి తర్వాత ఒక్కొక్కరు ఒక్కో కోర్సు చదివి ప్రస్తుతం వివిధ ఉన్నత రంగాల్లో రాణిస్తున్నారు. అయితే ఎంబీబీఎస్ చదువుతున్న నలుగురు విద్యార్థినులను కస్తూరి టీమ్ పలకరించింది. ఆ నలుగురిలో ఒకరైన విజయలింగమ్మ విజయ గాథను ఇక్కడ చూద్దాం.*

నా పేరు విజయలింగమ్మ. మాది కర్నూలు జిల్లా వెల్దుర్తి దగ్గరున్న బొమ్మిరెడ్డిపల్లె. అమ్మ పద్మావతి నాన్న భాస్కరయ్య. మా నాన్న మద్రాసులో పనిచేసేవాడు. నెల నెలా డబ్బులు పంపుతుంటే కుటుంబం గడిచేది. కానీ మా అమ్మ నాకు ఆరేళ్ల వయసున్నప్పుడే చనిపోయింది. దీంతో నాన్న సొంతూరికి వచ్చి వ్యవసాయం చేయడం మొదలు పెట్టాడు. రాయలసీమలో వ్యవసాయం అంటే తెలుసు కదా.. ఒక ఏడు పండితే మరో ఏడు పండేది కాదు. మాకు నాలుగెకరాల మెట్ట భూమి ఉంది. అన్నీ అనుకూలించి సకాలంలో వర్షాలు పడితేనే పంట.. లేకుంటే లేదు.

నేను ఊళ్లో ఎంపీయూపీ స్కూల్‌లో 7వ తరగతి వరకు చదువుకున్నాను. ఆ తర్వాత చదువుకోవాలంటే వెల్దుర్తి వెళ్లాలి. “ఆడపిల్లను అంత దూరం ఎందుకు పంపుతావు.. ఇంటి దగ్గర పెట్టుకుని ఓ ఐదేళ్లకు పెళ్లి చేసి పంపితే సరిపోతుంది” అని చుట్టుపక్కల వాళ్లందరూ మా నాన్నకు సలహా ఇవ్వడం మొదలు పెట్టారు. కానీ మా నాన్న నన్ను చదివించడానికే పూనుకున్నారు. కానీ వెల్దుర్తిలో ఉన్న హైస్కూలు

దూరం. రోజూ అంత దూరం వెళ్లి రావాలంటే కష్టం. ఏమి చేయాలో తోచలేదు. అప్పుడు నాక్కూడా చదువు మానేస్తేనే బావుండు అనిపించింది కానీ మా అత్త రామలక్ష్మి ఈ పరిస్థితిని గమనించింది. బండి ఆత్మకూరు మండలం కేజీబీవీలో సీఆర్టీగా ఉన్న సుమలత మేడమ్‌తో మాట్లాడి నన్ను అక్కడకు చేర్చింది.

అసలే అమ్మ లేదుగా..నేను ఇంటి దగ్గరుంటే చిన్న చిన్న పనులు చేసిపెట్టేదాన్ని. ఇప్పుడు నన్ను కూడా కేజీబీవీలో చేర్చడం వల్ల నాన్నకు కొద్దిగా కష్టమైంది. అయినా ఆయన తన కష్టాలు తాను పడ్డారు కానీ నా చదువుకు మాత్రం అడ్డుచెప్పలేదు. అందులోనూ మా నానమ్మ ఇంటి పనులు చూసుకోవడానికి రెడీ అయిపోయింది. ఇంకేముంది ఇక నాకు వెనక్కి తిరిగి చూసుకోవాల్సిన అవసరం లేకుండా పోయింది.

బండి ఆత్మకూరు కేజీబీవీలో వాతావరణం అచ్చం ఇంటి దగ్గర ఉన్నట్టే ఉండేది. నా పేరుకు తగినట్లు నేను అన్నింటా విజయం సాధించేలా నన్ను అందరూ ప్రోత్సహించారు. నేను అన్నింటా మంచి మార్కులు తెచ్చుకున్నాను. 10 వ తరగతిలో మా స్కూల్ లో నిర్వహించిన డైలీ, వీక్లీ, గ్రాండ్ టెస్ట్‌లు నాకు మంచి అనుభవాన్ని పంచాయి. పరీక్షలంటే భయం పోయింది. అంతేకాక, పరీక్ష కోసం మంచి ప్రణాళిక తయారు చేసుకోగలిగాను. దీంతో నేను 10 కి 10 గ్రేడ్ పాయింట్లు సాధించగలిగాను. సర్వశిక్షా అభియాన్ స్టేట్ ప్రాజెక్ట్ డైరెక్టర్ గారి నుంచి సర్టిఫికెట్ ఆఫ్ అచీవ్‌మెంట్ కూడా అందుకున్నాను.

పది తర్వాత IIITలో చేరాలనుకున్నాను. ఆ సంవత్సరంలో కేజీబీవీలో చదివిన వారికి అందులో సీటు ఇవ్వలేదు. మా నాన్న కొంచెం బాధ పడ్డారు. నేను కూడా కాస్త ఇబ్బంది పడినా ఇంకా మంచి అవకాశం వస్తుందిలే అని అనుకున్నాను.

నాకు మాథ్స్ అంటే చాలా ఇష్టం. అయితే మా నాన్న నేను అగ్రికల్చర్ ఆఫీసర్ కావాలని కోరుకున్నట్లు చెప్పారు. డబ్బున్నోళ్లే డాక్టరు కోర్సు చేస్తారేమో అని అనుకునేదాన్ని. అయినా సైన్సులో కూడా ఆసక్తి ఉండటం వలన నేను బైపీసీ గ్రూప్‌లో చేరాలని నిర్ణయించుకున్నాను. ఆ ప్రోత్సాహంతోనే APRJC పరీక్షలో 114వ ర్యాంకు సాధించాను. ఆ విధంగా ఇంటర్మీడియట్ బైపీసీ గ్రూప్‌తో బనవాసి APRJ కాలేజిలో చేరాను. కేజీబీవీతో పాటు APRJCలో కూడా ఉచిత విద్య లభించింది. కేజీబీవీలో ఉన్నట్లే క్రమశిక్షణతో చదవడం అలవాటు చేసుకున్నాను. ఇంటర్మీడియట్‌లో 1000 కి 954 మార్కులు వచ్చాయి.



**కేజీబీవీలో వాతావరణం అచ్చం ఇంటి దగ్గర ఉన్నట్టే ఉండేది. నేను అన్నింటా విజయం సాధించేలా నన్ను అందరూ ప్రోత్సహించారు. 10వ తరగతిలో మా స్కూల్‌లో నిర్వహించిన డైలీ, వీక్లీ, గ్రాండ్ టెస్ట్‌లు నాకు మంచి అనుభవాన్ని పంచాయి. పరీక్షలంటే భయం పోయింది.**

ఇంటర్మీడియట్ తర్వాత ఎంసెట్‌లో మొదటి ప్రయత్నంలో 15 వేల ర్యాంకు వచ్చింది. ఇలాగైతే కుదరదని లాంగ్ టర్మ్ కోచింగ్ తీసుకోవాలని నిర్ణయించుకున్నాను. ఆ విషయమే నాన్నతో చెప్పాను. నాన్న కోచింగ్ ఎంతవుతుందో తన స్నేహితులను అడిగి తెలుసుకున్నారు. రూ.70 వేలు ఖర్చు అవుతుందని ఎవరో చెప్పడంతో ఆలోచనలో పడ్డారు. అప్పటికే క్రాప్‌లోను ద్వారా తెచ్చిన డబ్బు కొంత ఇంట్లో ఉంది. దాన్ని నా కోచింగ్ కోసం వాడేసి తర్వాత క్రాప్ కోసం ఇంకోచోట అప్పు చేశారు నాన్న. ఆయన ఎన్ని కష్టాలు పడ్డా నాకు తెలియనిచ్చేవారు కాదు.

ఫీజు కట్టేశాక నేను హైదరాబాద్‌లోని మాదాపూర్‌లో పేరున్న ఓ సంస్థ దగ్గర కోచింగ్ తీసుకున్నాను. నీట్‌లో జాతీయ స్థాయిలో 11267 ర్యాంకు, రాష్ట్ర స్థాయిలో 751 ర్యాంకు సాధించాను. అలాగే తెలంగాణ రాష్ట్రంలో 451 ర్యాంకు వచ్చింది. కర్నూలు గవర్నమెంట్ కాలేజిలో ఎంబీబీఎస్‌లో జాయిన్ అయ్యాను. ఇప్పుడు మా నాన్న కోరిక నెరవేర్చే అవకాశం వచ్చినందుకు చాలా సంతోషంగా ఉంది.

### పల్లెటూళ్లలో సేవ చేస్తా

నా కృషి, పట్టుదలను ఎంబీబీఎస్‌లో కూడా కొనసాగిస్తాను. డాక్టర్ అయిన తర్వాత పల్లెటూళ్లలో పనిచేసి పేదలకు సేవ చేస్తాను. ఎందుకంటే కింది స్థాయి నుంచి వచ్చిన అమ్మాయిని కదా.. పేదవాళ్లకు సహాయం చేయాలంటే నాకు ఇష్టం.

### కేజీబీవీ రుణం తీర్చుకోలేనిది

జీవితంలో క్రమశిక్షణ నేర్పిన కేజీబీవీని, టీచర్లను నేనెప్పటికీ మరచిపోను. నాకు తల్లి లేని లోటును కేజీబీవీ తీర్చిందని మా నాన్న అంటుంటారు. కేజీబీవీలు నాలాంటి వారికి ఎంత ఉపయోగమో మాటల్లో చెప్పలేను. మా నాన్న నా కోసం ఎంతో త్యాగం చేశారు. నాతోటి పిల్లలూ బాగానే రాణిస్తున్నారని తెలిసి ఆనందిస్తున్నాను.

ఇంటర్మీడియట్ కూడా కొన్ని కేజీబీవీల్లో ప్రారంభిస్తున్నారని తెలిసింది. అది ఎంతో మంచి నిర్ణయం. అలాగే కేజీబీవీల్లో చదువుకుని నాలాగా ఉన్నత చదువులు చదువు కుంటున్న వాళ్లను ఇంటర్వ్యూ చేయడం కూడా ఎంతో మంచి విషయం. ఇక నేనే కాదు చాలా మంది నాకన్నా ముందు చదువుకున్నవాళ్లు మంచి మంచి స్థానాల్లో ఉన్నారు. వాళ్ల గురించి కూడా కస్తూరిలో రాయండి. ఉంటాను. ■

# DROPOUT CHILD TO A POWERFUL EXCISE CONSTABLE

***My life got a good turn with the start of KGBVs. KGBV and its staff boosted for restarting my education. I never forget the persons who taken care of me those days. Occassionally I visit  the near by KGBVs and help at my level best.***



My name is Derangula Lakshmi. I am from Nallaguttapalli village near Ramapuram in Kadapa district. I am the second child out of four born to Subbarayudu and Rama Lakshmamma, who are agriculture labourers.

My father joined me in a local government school when I was five-years-old. Unfortunately, the very same year, he passed away. Burdened with the entire work, my mother tried hard to educate me until I finished class 3. Later, I was enrolled in a ‘Pranganam’ government school in Kadapa, where the school administration took care of the boarding facilities. After studying class 5, I quit school and went back home. I started going to work in agriculture fields along with my mother. After few months, my mother passed away too. Depressed and struck with poverty, I had lost interest in life and education as well.

But then, right around the same time, a KGBV institution was set up at Sambepalli village. A team from the school visited our house and spoke to my elder sister Narsamma about free education, food and shelter. Impressed with it, my sister told me: “We will work hard to make our living and you must study hard and reach a good position.” I couldn’t understand the depth of my sister’s words at that time but now, as I grew up, I am very familiar with what kind of struggles they endured to make me get the best of what I can.

After joining in Sambepalli’s KGBV, I finished class 8 and then moved to a new KGBV set up at Ramapuram, which is rather close to my home. I worked hard to score good marks and eventually ended up with 503 marks in class 10; standing first in the school. Later, I joined in a private institution at Rayachoti for Intermediate education in BiPC stream as the management has given me free seat. I secured 632 marks and then applied for B.Com(Computers) degree course. However, it was then very difficult to fund my education. At the same time, a notification was released by the Department of Police for recruiting constables. I applied for it and keeping the degree aside, started preparing seriously. I gave my best in the examination but the results were delayed. I didn’t loose hope and appeared for the same test again in the following year. The results of two years’ examinations were announced at a time. I am enthralled to note that I have been qualified in both the tests. I joined the duty as an excise constable on March 15, 2014. I never neglected studies and I finished the degree in private basis after joining the force.

## Posted in Pulivendula

I was posted at Pulivendula Excise station ever since I joined the duties and have been discharging them with utmost commitment.

## To crack groups examinations

I know that I am in a decent position now and I am capable to take care of my family. But my goal is to crack groups examinations and become a good officer. After achieving my goal, I will work for the upliftment of downtrodden and poverty-stricken communities. I will definitely never cease any opportunity that enables me to help them. The difficulties of poor increase my zeal to crack groups exam.



**After studying class 5, I quit school and went back home. I started going to work in agriculture fields along with my mother. After few months, my mother passed away too. Depressed and struck with poverty, I had lost interest in life and education as well.**

## To eradicate illicit liquor in villages

Whatever my personal goals and interests are, I am a responsible excise constable and I am bound to satisfy my professional self. I have been promoting the effects of consuming illicit liquor among villagers to make them quit the habit.

## KGBVs are like parents to girl children

The staff at KGBV encouraged me a lot. I can't forget the persons received me when I am at out of school. I occassionally visit and support the students in the near by KGBVs.

No girl child is depending for education on others after the start of KGBVs. If so it means they don't know about this scheme. Recently good publicity is offered about the KGBVs. It is really a good move.

## Will Join students in KGBV

I will do my bit in encouraging girls like me to join KGBVs. I will advocate the facilities provided by the institution and campaign for drop out children. Only when there is no drop- out children, the state runs towards development.

## Thankful to Kasturi

I have become a constable long time ago. It is very exciting to give an interview. I am happy that KGBVs identified people like us and have come to share our stories. Every girl should be thankful to ‘Sarva Shiksha Abhiyan’ for their initiatives.

# డ్రాపౌట్ నుంచి ఎక్సైజ్ కానిస్టేబుల్ దాకా..!



*కేజీబీవీలు ఎప్పుడైతే మొదలుపెట్టారో అప్పుడే నా జీవితం మలుపు తిరిగింది. నిలిచిపోయిందనుకున్న నా చదువు తిరిగి మొదలవడానికి కేజీబీవీ, అందులో పనిచేసే అధికారులు కారణం. నన్నారోజు అక్కున చేర్చుకున్నవాళ్లు ఇవ్వాళ ఎక్కడ ఉన్నా వారి రుణం మరువలేను. నా వంతుగా అప్పుడప్పుడు దగ్గర్లో ఉన్న కేజీబీవీలకు వెళ్లి పిల్లలకు సహాయం చేస్తుంటాను.*

నా పేరు దేరంగుల లక్ష్మి. మాది కడప జిల్లా రామాపురం దగ్గరున్న నల్లగుట్ట పల్లి. మా నాన్న పేరు సుబ్బరాయుడు. వ్యవసాయ కూలీ. అమ్మ పేరు రామలక్షుమమ్మ. అమ్మ కూడా పనులకెళ్తుంది. మేము నలుగురం ఆడపిల్లలం. నేను రెండో సంతానం.

నాకు ఐదు సంవత్సరాలు వచ్చాక నాన్న నన్ను మా ఊళ్లోని గవర్నమెంటు స్కూల్లో చేర్చాడు. కానీ ఆ ఏడాదే మా నాన్న చనిపోయాడు. దీంతో అమ్మ నన్ను కష్టమ్మీద మూడో తరగతి వరకు చదివించింది. తర్వాత కడపలో 'ప్రాంగణం' అని ఒక గవర్నమెంటు స్కూలు ఉండేది. అక్కడే అన్నం పెట్టి చదువు చెప్పేవాళ్లు. అందులో వేసి నాలుగు, ఐదు తరగతులు చదివించింది. తర్వాత చదువు మానేసి ఊరికొచ్చి అమ్మతోపాటు చిన్న చిన్న పనులకు వెళ్లేదాన్ని.

బ్యాడ్ టైం ఏంటంటే కొన్నాళ్లకు నేను ఊళ్లో ఉండగానే అమ్మ కూడా చనిపోయింది. నాకింక చదువు మీద ధ్యాస పోయింది. చదువు అనేది ఒక కల అనుకున్నాను.

సరిగ్గా ఆ టైంలోనే మా ఊరికి కొంత దూరంగా ఉండే ప్రాంతం సంబేపల్లిలో కేజీబీవీ (కస్తూర్బాగాంధీ బాలికా విద్యాలయ) ఓపెన్ చేశారు. అప్పుడు అక్కడి కేజీబీవీ సిబ్బంది మా ఇంటికి వచ్చారు. మా అక్క నర్సమ్మకు కేజీబీవీ గురించి చెప్పారు.

పైసా ఖర్చు లేకుండా మీ చెల్లిని చదివించి

గొప్పగా చేసే బాధ్యత తమదే అన్నారు.

అక్క ఏం ఆలోచించిందో నన్ను ఆ కేజీబీవీలో చేర్చింది. "మేము కాయ కష్టం చేసుకుని బతుకుతాం.. కానీ నువ్వు మాత్రం చదువుకోవాలి" అని ఒకే ఒక మాట చెప్పింది అక్క.

అప్పుడు నా వయసు కూడా చిన్నది కదా.. అక్క చేసిన త్యాగం పెద్దయ్యాక కానీ నాకర్థం కాలేదు. సంబేపల్లి కేజీబీవీలో 8వ తరగతి పూర్తి చేసుకున్నాక మా ఊరికి ఇంకా దగ్గరగా ఉండే మండలం రామాపురంలో కేజీబీవీ పెట్టారు. అప్పుడు సంబేపల్లి నుంచి వచ్చేసి రామాపురం కేజీబీవీలో చేరాను. అక్కడ 9, 10 తరగతులు పూర్తి చేసుకున్నాను.

10వ తరగతి పబ్లిక్ పరీక్షల్లో 503 మార్కులతో స్కూల్ ఫస్ట్ వచ్చాను. తర్వాత రాయచోటిలోని ఓ ప్రయివేటు కాలేజీలో చేరాను. పదిలో ఎక్కువ మార్కులు వచ్చాయి కాబట్టి ఇంటర్మీడియెట్‌లో చేరడానికి ఫీజులేమీ అడగలేదు. దీంతో బైపీసీ గ్రూపుతో ఇంటర్మీడియెట్ పూర్తి చేశాను. అక్కడ కూడా 632 మార్కులతో ఫస్ట్ క్లాస్ తెచ్చుకున్నాను.

తరువాత డిగ్రీ (బి.కాం. కంప్యూటర్స్) లో చేరాను కానీ డబ్బులకు బాగా కష్టంగా ఉండేది. అప్పుడు కానిస్టేబుల్ పోస్టులు పడితే డిగ్రీ చదువును పక్కన పెట్టి ప్రిపేరయ్యాను. కానీ దురదృష్టం కొద్దీ రిజల్ట్స్ రావడం లేటైంది. సరే కదా.. అని తిరిగి డిగ్రీ చదువు మీద శ్రద్ధ పెట్టాను.

డిగ్రీ సెకండ్ ఇయర్‌లో ఉంటే మళ్లీ కానిస్టేబుల్ పోస్టులు పడ్డాయి. ఇప్పటికే ఒకసారి ప్రిపేరై ఉండటం వల్ల రెండోసారి ప్రిపేరవడం పెద్ద కష్టం అనిపించలేదు. అందుకే పరీక్ష రాశాను.

పరీక్ష రాసిన కొద్ది రోజులకు మొదటిసారి రాసిన పరీక్షల ఫలితాలు వెలువడ్డాయి. అలాగే రెండోసారి రాసిన పరీక్షా ఫలితాలు కూడా వెలువడ్డాయి. విచిత్రం ఏంటంటే రెండింటిలోనూ నేను సెలక్టయ్యాను. అది తల్చుకుంటే ఇప్పటికీ నాకు గర్వంగా ఉంటుంది. మార్చి 15, 2014 నాడు నేను ఎక్సైజ్ కానిస్టేబుల్‌గా ఉద్యోగంలో చేరాను. ఉద్యోగం వచ్చింది కదా.. అని డిగ్రీని నిర్లక్ష్యం చేయలేదు. తర్వాత ప్రయివేటుగా కట్టుకుని పూర్తి చేశాను.

**పోస్టింగ్ ఇక్కడ**

ఉద్యోగరీత్యా ఇప్పుడు పులివెందుల ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ పోలీస్ స్టేషన్‌లో పనిచేస్తున్నాను. పోస్టింగ్ ఇచ్చినప్పటి నుంచి ఇక్కడే ఉన్నాను.

**"గ్రూప్స్" సాధించడమే లక్ష్యం**

ఇప్పుడైతే పొట్ట గడుస్తోంది కానీ మనసు మాత్రం సంతృప్తిగా లేదు. ఎందుకంటే గ్రూప్స్ రాసి పెద్దాఫీసర్ కావాలన్నది లక్ష్యం.



**ఐదో తరగతి తర్వాత చదువు మానేసి ఊరికొచ్చి అమ్మతోపాటు చిన్న చిన్న పనులకు వెళ్లేదాన్ని. బ్యాడ్ టైం ఏంటంటే కొన్నాళ్లకు నేను ఊళ్లో ఉండగానే అమ్మ కూడా చనిపోయింది. నాకింక చదువు మీద ధ్యాస పోయింది. చదువు అనేది ఒక కల అనుకున్నాను.**

నేను కానిస్టేబుల్ పోస్టులో ఉన్నా రేపు ఇంకో పోస్టులో ఉన్నా లేదా నిజంగానే గ్రూప్స్ కొట్టి పెద్దాఫీసర్ అయినా పేదలను మాత్రం మర్చిపోను. నాబోటి పేద తల్లుల కన్నీళ్లు తుడుస్తాను. పేదవాళ్ల కష్టాలు చూసినప్పుడు నాకు గ్రూప్స్ కొట్టాలనే కసి మరింతగా పెరుగుతుంది.

**సారా రహిత గ్రామాల స్థాపనకు కృషి**

నా లక్ష్యాలేవైనా ఇప్పటికైతే మాత్రం నేను ఒక కానిస్టేబుల్. నా వృత్తి జీవితానికి నేను ఏనాడూ ద్రోహం చేయలేదు. ఒక ఎక్సైజ్ కానిస్టేబుల్‌గా సారా రహిత గ్రామాల కోసం కృషి చేస్తున్నాను. గ్రామాలకు వెళ్లి సారా వలన జరిగే అనర్థాలను వివరిస్తున్నాను.

**కేజీబీవీలు ఆడపిల్లలకు అమ్మానాన్నలాంటివి**

కేజీబీవీలు ఎప్పుడైతే మొదలుపెట్టారో అప్పుడే నా జీవితం మలుపు తిరిగింది. నిలిచిపోయిందనుకున్న నా చదువు తిరిగి మొదలవడానికి కేజీబీవీ అందులో పనిచేసే అధికారులు కారణం.

నన్నారోజు అక్కున చేర్చుకున్నవాళ్లు ఇవ్వాళ ఎక్కడ ఉన్నా వారి రుణం మరువ లేను. నావంతుగా అప్పుడప్పుడు దగ్గర్లో ఉన్న కేజీబీవీలకు వెళ్లి పిల్లలకు సహాయం చేస్తుంటాను. కేజీబీవీలు వచ్చాక చాలామంది ఆడపిల్లలు తమ చదువుకోసం ఇంకొకరిపై ఆధారపడే పరిస్థితి పోయింది. ఒకవేళ అలా ఎవరైనా ఆధారపడుతున్నారంటే వాళ్లకు ఈ పథకం గురించి తెలియనట్టే లెక్క. ఈ మధ్య కేజీబీవీల గురించి ప్రచారం చేస్తున్నారు. అది మంచి విషయం.

**డ్రాపౌట్ పిల్లలను కేజీబీవీల్లో చేరుస్తా**

ఒకప్పుడు నేనెలా చదువుకు దూరంగా ఉన్నానో అచ్చం అలాగే ఎన్నో కారణాలతో బడులకు దూరంగా వున్న వారిని గుర్తించి కేజీబీవీల్లో చేరుస్తాను. ప్రతి ఒక్కరూ ఇలా చేయాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను కూడా. డ్రాపౌట్స్ లేకుండా ప్రతి ఒక్కరూ చదువుకున్నప్పుడే ఈ రాష్ట్రం అభివృద్ధి పథంలో నడిచేది.

**కస్తూరికి ధన్యవాదాలు**

నేను కానిస్టేబుల్‌గా సెలెక్టయి కూడా చాలా కాలమే అయింది. ఇంతవరకు నన్నెవరూ చూడ్డానికి రాలేదు. ఇలా కేజీబీవీల కోసం ప్రత్యేకంగా పత్రిక నడుపుతూ నా ఇంటర్వ్యూ అడుగు తున్నారంటే ఆనందంగా ఉంది. ఇంత మంచి పని చేస్తున్నందుకు 'సర్వశిక్షా అభియాన్'కు ప్రతి ఆడపిల్లా అభినందనలు చెప్పాలి. ■

# This Lady Teacher looks familiar, *right!*



***Yes, this teacher was once our student. She is one of the proud products of KGBV, from Kambhamvari Palle of Chittoor district. She was once a dropout. Her parents who work as labourers gave up her education. But she joined KGBV, became a teacher and set an example to many girls. Let us get into the story through this article.***

Anjulamma was the first of three children born to agriculture labourers Chandraiah and Bujjamma at Irivandla Palle of Khambhamvari Palle in Chittoor district. Her brother Siva Kumar and sister Anitha joined the school in their village. Tragedy stuck Anjulamma's family as her father died when she was in Class VI. Three children of the family quit school.Luckily, the staff of KGBV unit in the same village happened to meet Anjulamma's family. They explained all the facilities at KGBV and finally, Anjulamma joined KGBV while her siblings joined a government school nearby.After getting into KGBV, Anjulamma started taking education

seriously and worked hard to pass SSC. She secured 452 marks and stood third in the entire school. With the same commitment, she joined an Intermediate college in 2009 and secured 66 per cent marks in final exams held in 2011. Immediately she took DIETCET training and secured a state rank. Between 2011 and 2012, she got teacher training at district Teacher Training Center of Pallipadu in Nellore district. At the same time, she applied for teacher recruitment test DSC-2014.

In the first attempt, she secured 63rd rank and got selected as secondary grade teacher. She joined the job on June 1, 2016.

## Posting

She joined as a teacher at a remote place called Yirivaripalli of B.Kothakota mandal in the same district where she hails from. The real challenge started just there. Anjulamma has to walk for about 4 kilometers to reach the school because there is no roadway. There are only 17 school age children among 400 villagers, and Anjulamma taken care for all of them in attending the school regularly.

## Exemplary Teacher

Anjulamma has been residing in the forest area since the first day of the job.

She spends most of her time for the school and children; and takes special care of needy students. In these days where most of the teachers confine to the bell to bell timetable, Anjulamma dedicates herself to the school and student.

## Will serve as Mathematics teacher

Anjulamma is fond of mathematics. She is pursuing bachelor degree with MPC group in distance education mode. She plans to complete B.Ed. in future.

## Will rejoin dropout students

Anjulamma, who was once a dropout, is in this position because she came back to school. Every child is going to have a bright future if proper education is given. Anjulamma is committed to campaign for dropout students and encourages them to rejoin in schools. Also provides counselling with authorities in case of frequent absent to the school.



**If not for the initiative of the staff of KGBV, I would not have become a teacher now. As long as I live, I shall strive for the betterment of girl child in the society.**

"If not for the initiative of the staff of KGBV, I would not have become a teacher now. As long as I live, I shall strive for the betterment of girl child in the society," vows Anjulamma.

Let us hope Anjulamma becomes an inspiration to many such girls in the society. ◈








# ఈ టీచరమ్మను ఎక్కడో చూసినట్టు లేదూ!



**అవును ఈ టీచరమ్మ మన స్టూడెంటే. మన కేజీబీవీ బిడ్డే. చిత్తూరు జిల్లా కంభంవారి పల్లెలోని మన కేజీబీవీలోనే చదువుకుంది. ఒకప్పటి డ్రాపౌట్ చైల్డ్. అమ్మానాన్న కూలీలు. చదివించలేమని చేతులెత్తేస్తే వచ్చి కేజీబీవీలో చేరి కష్టపడి చదువుకుని ఇప్పుడు గవర్నమెంటు టీచరై ఇంకొంతమంది పేద పిల్లలకు చదువు చెబుతోంది. కేజీబీవీల్లో చదువుకుంటున్నవారందరికీ ఎంతో స్ఫూర్తిగా నిలిచిన ఈ టీచరమ్మ కథను తెలుసుకుందాం.**

చిత్తూరు జిల్లా కంభంవారి పల్లె మండలంలోని ఇరివాండ్ల పల్లె అనే ఒక చిన్న ఊళ్లో కూలి పనులు చేసుకుని బతికే చంద్రయ్య, బుజ్జమ్మ దంపతుల కూతురే అంజులమ్మ. మొత్తం ముగ్గురు సంతానం. మొదటమ్మాయి అంజులమ్మ, రెండవ అబ్బాయి శివకుమార్, మూడవ అమ్మాయి అనిత. చిన్నప్పుడు ముగ్గురూ వాళ్ల సొంత ఊరైన ఇరివాండ్ల పల్లెలోని ప్రభుత్వ స్కూల్లో చేరారు. అంజులమ్మ 6వ తరగతిలో వుండగా వాళ్ల నాన్న చంద్రయ్య చనిపోయాడు. దీంతో ముగ్గురు పిల్లలు చదువును మధ్యలోనే ఆపేశారు. అప్పుడు కంభంవారి పల్లెలోని కస్తూర్బా గాంధీ బాలికా విద్యాలయంలో పనిచేసే టీచర్లు వాళ్ల ఇంటికి వెళ్ళి వారిని మళ్లీ స్కూల్లో చేరాలని చెప్పారు. కేజీబీవీల్లో ఎలాంటి ఖర్చు ఉండదని కేవలం ఆడపిల్లల భవిష్యత్తు కోసమే వాటిని కట్టారని వివరించారు. అప్పుడు

అంజులమ్మ కస్తూర్బా గాంధీ బాలికా విద్యాలయంలో చేరింది. మిగతా ఇద్దరు పిల్లలు కూడా దగ్గర్లోని గవర్నమెంటు స్కూల్లో చేరారు. కస్తూర్బాగాంధీ బాలికా విద్యాలయంలో 6వ తరగతిలో చేరిన అంజులమ్మ అక్కడే 10వ తరగతి (2008-09) వరకు చదువుకుని పరీక్షల్లో 452 మార్కులు సాధించింది. మొత్తం ఆ స్కూల్లోనే మూడవ స్థానం అన్న మాట. అదే శ్రద్ధతో ఇంటర్‌లో చేరి 66 శాతం మార్కులతో పాసైంది. 2009 నుంచి 2011 మధ్య ఇంటర్మీడియెట్ పూర్తి చేసింది. వెంటనే ఉపాధ్యాయ శిక్షణా సంస్థ (డైట్)లో చేరడానికి 'డైట్ సెట్' రాసి స్టేట్ ర్యాంకు తెచ్చుకుంది. 2011-12లో నెల్లూరు జిల్లా పల్లిపాడులోని ప్రభుత్వ జిల్లా ఉపాధ్యాయ శిక్షణా సంస్థలో చేరి ఉపాధ్యాయ శిక్షణను విజయవంతంగా పూర్తి చేసుకుంది. అదే సమయంలో రాష్ట్ర ప్రభుత్వం ఉపాధ్యాయ పోస్టుల ఎంపిక కోసం DSC-2014 నోటిఫికేషన్ ఇచ్చింది. వెంటనే అప్లయ్ చేసి మొదటి ప్రయత్నంలోనే 63వ ర్యాంకును సాధించి సెకండరీ గ్రేడ్ ఉపాధ్యాయురాలిగా ఎంపికైంది అంజులమ్మ. జూన్ 1, 2016న ఉద్యోగంలో చేరింది.

**పోస్టింగ్ ఇక్కడ**

చిత్తూరు జిల్లాలో బి.కొత్తకోట మండలం, గట్టు పంచాయతీ ఇరివారిపల్లె అనే కొండ ప్రాంతంలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో ఉపాధ్యాయురాలుగా చేరింది అంజులమ్మ. ఈ పాఠశాలకు రోడ్డు మార్గం లేదు. దాదాపు నాలుగు కిలో మీటర్లు నడిచి వెళ్లాలి. ఈ పల్లె జనాభా దాదాపు 400 మంది. ఇందులో పాఠశాల వయసు పిల్లలు 17 మంది ఉంటే వారందరినీ స్కూలుకు రప్పించి వారికి ఏమాత్రం తక్కువ కాకుండా చక్కగా చదువు చెబుతోంది.

**ఆదర్శ ఉపాధ్యాయురాలు**

ఉద్యోగంలో చేరినప్పటి నుంచి తాను పనిచేస్తున్న అటవీ ప్రాంతమైన ఇరివాండ్ల పల్లెలోనే ఉంటోంది అంజులమ్మ. ఉదయం నుంచి సాయంత్రం దాకా చక్కగా స్కూలు నడుపుతూ అవసరమున్న పిల్లల కోసం ఎక్కువ టైం కేటాయిస్తోంది. "బెల్ టు బెల్" కే పరిమితమయ్యే టీచర్లున్న ఈ రోజుల్లో ఉపాధ్యాయ ఉద్యోగ జీవితానికే పూర్తిగా అంకితమై పిల్లల కోసం పని చేస్తోంది.

**లెక్కల టీచర్‌గా సేవ చేస్తా**

అంజులమ్మకు లెక్కలంటే ఇష్టం. అందుకే డిగ్రీలో MPC తీసుకుని ఇప్పటికీ దూరవిద్య ద్వారా చదువుకుంటోంది. భవిష్యత్తులో B.Ed. కూడా పూర్తి చేస్తానని చెబుతోంది అంజులమ్మ.

**బడి మానేసిన పిల్లల్ని బడిలో చేరుస్తా**

ఒకప్పుడు బడిమానేసిన అంజులమ్మను తిరిగి స్కూల్లో చేర్చారు కాబట్టే ఆమె చదువుకుని ఇవ్వాళ టీచర్ కాగలిగింది. అలాగే బయట తిరుగుతున్న పిల్లలెందరినో స్కూల్లో చేర్చి చదివిస్తే ఏమో వాళ్లలో ఎవరెంత గొప్పవాళ్లవుతారో తెలీదు కదా. అందుకే బడిబయట ఉన్న ప్రతి అమ్మాయిని చదువుకోమని చెబుతోంది అంజులమ్మ. మాట వినని వాళ్లను అధికారులతో కౌన్సెలింగ్ ఇప్పిస్తోంది. పేద, మధ్యతరగతి ఆడపిల్లలు చదువు కోసం ఎవరిపైనా ఆధారపడాల్సిన అవసరం లేదని, స్వేచ్ఛగా వెళ్లి దగ్గర్లోని కేజీబీవీల్లో చేరిపోండని పిలుపునిస్తోంది.

తాను బతికున్నంతకాలం ఆడపిల్లల చదువు కోసం కృషి చేస్తానని చెబుతున్న అంజులమ్మ నిజంగానే చదువుల తల్లికి ముద్దు బిడ్డ. ఈమె ఇలాగే పనిచేసి మరింత మందికి స్ఫూర్తినివ్వాలని ఆశిద్దాం. ■



**ఒకప్పుడు బడి మానేసిన అంజులమ్మను తిరిగి స్కూల్లో చేర్చారు కాబట్టే ఆమె చదువుకుని ఇవ్వాళ టీచర్ కాగలిగింది. అలాగే బయట తిరుగుతున్న పిల్లలెందరినో స్కూల్లో చేర్చి చదివిస్తే ఏమో వాళ్లలో ఎవరెంత గొప్పవాళ్లవుతారో తెలీదు కదా. అందుకే బడిబయట ఉన్న ప్రతి అమ్మాయిని చదువుకోమని చెబుతోంది అంజులమ్మ.**










# SCHOOLING IS JOYFUL LEARNING

***Kasturba Gandhi Balika Vidyalaya(KGBV) is like a mother to this teacher. If not for KGBV, she would not have become a success story today. Pengadi Sulochana's story is an extraordinary and inspiring journey of a school dropout-turned-coolie to a government teacher, a respectable position in the society. Sulochana's story in her words.***

I am Pengadi Sulochana, born to Pengadi Lakshmaiah, an agricultural labourer and Rajamma of Kabhamvaripalli of Chittoor district. I am second child of the three children born to my parents. I have an elder sister and younger brother.

When I was five-year-old my village got its first school and I studied up to Class V there. Later I went to Zilla Parishad High School. While everything was going well poverty struck my family very bad and my father left to Mumbai, a city which is more than 1000 kilometres away from home, in search of work. Our situation, at home got worse and to help my sister continue education I had quit school in Class VII. My sister was in Class IX, one year away

to finish SSC. I worked as a coolie and helped my mother in household chores while my sister and brother continued schooling. I too wished going back to school, but looking after the family is equally important.

One fine day, the staff of the Kasturba Gandhi Balika Vidyalaya(KGBV) from neighbouring Vagalla village visited my house. They have explained me the facility of free education at KGBV. But my mother was unconvinced. "If three of them go to school, will I be able to run the family?" my mother bewildered. Allaying her fear, I told her: "If I join KGBV you need not spend anything for me. They will give me food, clothes and shelter in addition to education. With your current earnings, you can educate brother and sister without any burden."

Though worried still, she agreed to admit me to KGBV. In no time I have excelled in education and completed SSC with 503 out of 600 marks in 2009. I was also the topper of the school that year.

Considering my merit I was given free admission into Balaji Junior College in the mandal headquarters and I have opted for MPC group. Once again, I stood as the topper getting distinction with 84.8% aggregate. Those were my happiest days.

Later I have secured 150th rank in District Institute of Education and Training Common Entrance Test (DIETCET) and got free admission into Karveti DIET in Chittoor district. There I have completed two years course successfully. The most happiest thing then was my father's return from Mumbai. He was taking good care of my family. Fortunately, the same year government issued DSC notification. Applied for the same and since schooling is joyful learning, prepared with good planning. Selected as a secondary grade teacher in the first attempt.



**I told to my Mother: "If I join KGBV you need not spend anything for me. They will give me food, clothes and shelter in addition to education. With your current earnings, you can educate brother and sister without any burden."**

## Posting in native mandal

My first posting was at Ragulavaripalle of Khambhamvaripalle Mandal in Chittoor district. I felt so delighted to work in my native mandal. I am teaching Mathematics and Social Science for classes I to V.

## Will render services as a Mathematics teacher

With interest in mathematics since childhood I am currently pursuing a degree course (MPC) privately. Later, I shall pursue B.Ed. KGBV Principal Sudhakar Reddy master was an inspiration to me. He taught me to not forget the gone days which helped us in achieving what we are today.

## KGBV is a gift to girls

KGBV is a gift to the less-fortunate girls and a mother to many. It gave me new lease of life and put me back on track of my successful career. Many others like me got access to education without being a burden to anyone.

## Will get back dropout students

I always wish that the students who gave up education like me come back to schools. Whenever I see the dropouts I admit them to KGBV. Who knows what a dropout girl is capable of doing? I always stress the parents and community on the need for girl child education.

## Thanks to Kasturi

Even two years after being selected as a teacher most of my colleagues do not know that I am a product of KGBV. I am very happy that I am being interviewed by Kasturi which tells my story to everyone. KGBV and Kasturi have a long promising future and should keep helping girl children. ◈



# కూలి చేయడం కన్నా చదువుకోవడమే సులువైంది

*ఈ టీచరమ్మకు అమ్మ లాంటిది కేజీబీవీ. ఒకప్పుడు అందులో చేరి చదువుకోకపోయుంటే ఇవ్వాళ ఇలా ఇక్కడ కనిపించేది కాదు. చదువు మానేసి కూలి పనులు చేసుకుంటున్న సులోచన ఎలా గవర్నమెంటు స్కూల్లో టీచర్ అయ్యిందో ఆమె మాటల్లోనే విందాం.*

నా పేరు పెంగడి సులోచన. మాది చిత్తూరు జిల్లా కంభంవారిపల్లి. మా నాన్న లక్ష్మయ్య వ్యవసాయ కూలి. మా అమ్మ పేరేమో రాజమ్మ. నాకు ఒక అక్క, తమ్ముడూ ఉన్నారు అంటే మా ఇంట్లో నేను రెండో సంతానం అన్నమాట. అది ఏ సంవత్సరమో కరెక్టుగా తెలీదు కానీ ఐదేళ్ల వయస్సులో నన్ను మా ఊరి స్కూల్లో వేశారు. అక్కడ నేను 5వ తరగతి దాక చదువుకున్నాను. తర్వాత ఊళ్లోనే ఉన్న జడ్పీ హైస్కూల్లో 6వ తరగతిలో చేరాను. అక్కడ ఒకే ఒక సంవత్సరం ఉన్నాను. నేను ఏడో తరగతిలో ఉండగా మానాన్న ఇల్లు గడవక బతుకుదెరువు కోసం ముంబై వెళ్లాడు. అక్కడ్నుంచి కష్టాలు మొదలయ్యాయి. నాకు చదువుకోవాలనే ఉంది కానీ పరిస్థితులు బాగా లేవు కాబట్టి స్కూలు మానేయాల్సి వచ్చింది. అప్పటికే అక్క 9వ తరగతిలో ఉంది. ఒక సంవత్సరం ఆగితే పదవ తరగతి. అనవసరంగా ఆమె చదువు ఎందుకు పాడు చేయాలని అమ్మ నన్ను చదువు

మానేయమంది. దారి లేక చదువు మానేసి ఇంటిపనులు, ఊళ్లో కూలి పనులు చేసుకునేదాన్ని. అక్కా, తమ్ముడు మాత్రం స్కూలుకెళ్లేవాళ్లు. వాళ్లు స్కూలుకి వెళ్తుంటే మనసు లాగేది.. కానీ ఏం చేసేది ఇల్లు గడవడం కూడా ముఖ్యం కదా.

రోజులు ఇలా గడుస్తుంటే ఓసారి మా కంభంవారి పల్లె మండలంలోనే ఉన్న వగళ్ల గ్రామ కేజీబీవీ సిబ్బంది మా ఇంటికి వచ్చారు. కేజీబీవీలో ఉన్న సౌకర్యాల గురించి చెప్పారు. సింగిల్ పైసా లేకుండా ఉన్నత చదువులు ఎలా చదువుకోవచ్చో వివరించి చెప్పారు. మా అమ్మకు ఏం చేయాలో తోచలేదు. కొంత ఇబ్బంది పడింది. "ముగ్గురు పిల్లలూ చదువుకుంటే ఒక్కదాన్నే సంసారం లాగగలనా.." అని విలవిల్లాడింది. కానీ నేనే అమ్మకు ధైర్యం చెప్పాను.

"అమ్మా.. నేను కేజీబీవీలో చేరితే నా ఖర్చు నీకు తప్పినట్టే కదా. అన్నం వాళ్లే పెడతారు.. బట్టలు వాళ్లే ఇస్తారు.. నివాసం కూడా వాళ్లే చూసుకుంటారు.. పైగా చదువు చెబుతారు. ఇప్పుడు నీకొచ్చే ఆదాయంతో తమ్ముణ్ని, అక్కను చదివిస్తే సరిపోతుంది" అన్నాను.

అమ్మ కష్టంగానే ఒప్పుకుంది. వెంటనే వగళ్ల కేజీబీవీలో చేరిపోయాను. అక్కడే పదవ తరగతి దాకా చదివాను. 2008-09 లో జరిగిన టెన్త్ పబ్లిక్ ఎగ్జామ్స్‌లో 600 మార్కులకు గాను 503 మార్కులు సాధించి స్కూల్ ఫస్ట్ వచ్చాను. దీంతో మా మండల కేంద్రంలోని బాలాజి జూనియర్ కళాశాల యాజమాన్యం ఎలాంటి ఫీజులు తీసుకోకుండా నన్ను ఇంటర్మీడియట్‌లో చేర్చు కున్నారు. అలా ఎం.పి.సి. గ్రూపుతో ఇంటర్మీడియట్ పూర్తి చేశాను. అక్కడ కూడా 1000 మార్కులకు గాను 848 మార్కులతో ఫస్ట్ క్లాసే కాకుండా డిస్టింక్షన్ కూడా తెచ్చుకున్నాను.

తరువాత అదే ఏడాది డైట్ సెట్ - 2014కు హాజరై 150వ ర్యాంకు సాధించాను. దీంతో చిత్తూరు జిల్లా కార్వేటిలో ఉన్న డైట్ (జిల్లా విద్యా శిక్షణా సంస్థ)లో ఉచితంగా సీట్ దొరికింది. బాగా చదివి రెండు సంవత్సరాల శిక్షణను పూర్తి చేసుకున్నాను. అయితే ఇక్కడ మరో సంతోషకరమైన విషయం ఏమిటంటే మా నాన్న ముంబై నుంచి తిరిగి వచ్చి ఇంటి దగ్గర ఎలాంటి ఇబ్బందులూ లేకుండా చూసుకుంటున్నారు. నా లక్ బావుండి అదే సంవత్సరం డీఎస్సీ నోటిఫికేషన్ పడింది. ఇంకేముంది వెంటనే అప్లై చేసి ప్రణాళిక ప్రకారం చక్కగా ప్రిపేర్ అయ్యాను. కూలిపని కంటే చదువు కష్టమేమీ కాదు కదా. మొదటి ప్రయత్నంలోనే సెకండరీ గ్రేడ్ టీచర్‌గా ఎంపికయ్యాను.

**సొంత మండలంలోనే పోస్టింగ్**

చిత్తూరు జిల్లాలో కంభంవారిపల్లి మండలం రాగులవారి పల్లెలో నా ఫస్ట్ పోస్టింగ్. ఇది నా సొంత మండలం కావడంతో చాలా సంతోషం కలిగింది. నేను ఫస్ట్‌క్లాస్ నుంచి ఫిఫ్త్ క్లాస్ వరకు గణితంతో పాటు సాంఘిక శాస్త్రం బోధిస్తాను.

**లెక్కల టీచర్‌గా పని చేయడం ఇష్టం**

నాకు లెక్కలంటే చిన్నప్పటి నుంచి ఇష్టం. అందుకే ప్రైవేటుగా డిగ్రీ (ఎం.పి.సి.) కూడా చేస్తున్నాను. అది పూర్తయ్యాక బి.ఎడ్. చేస్తాను. కేజీబీవీలో చదివే సమయంలో అప్పటి ప్రిన్సిపల్ సుధాకర్ రెడ్డి చూపిన శ్రద్ధే నా ఉన్నతికి కారణం. మనం ఎంత ఎత్తుకు ఎదిగినా నడిచొచ్చిన దారిని మరవొద్దు కదా.. అందుకే ఆయనకు కృతజ్ఞతలు.

**పేద, అనాథ బాలికలకు వరం**

కేజీబీవీలు పేద, అనాథ బాలికలకు వరం లాంటివి. నిలిచిపోయిందనుకున్నా నా చదువు మళ్లీ మొదలవడానికి కారణం కేజీబీవీలే. ఇవి వచ్చాక చాలా మంది ఆడపిల్లలు ఎవరి మీదా ఆధార పడకుండా వారే చదువుకుంటున్నారు.

**డ్రాపౌట్ పిల్లలను పాఠశాలల్లో చేర్పిస్తా**

నాలాంటి సక్సెస్ మరికొందరికి అందాలి. అందుకే ఎక్కడైనా డ్రాపౌట్ బాలికలు కనబడితే వెంటనే వారిని తీసుకెళ్లి కేజీబీవీల్లో చేర్పిస్తున్నాను. ఏమో ఎవరికి తెలుసు...ఆ అమ్మాయి చదువుకుని ఎంత గొప్ప తీరాలకు చేరుకుంటుందో. అందుకే ఆడపిల్లలు చదువుకోవాలని స్కూలు పిల్లలకు, వారి పేరెంట్స్‌కూ చెబుతూ ఉంటాను.



**అమ్మకు నేనే ధైర్యం చెప్పాను. "అమ్మా.. నేను కేజీబీవీలో చేరితే నా ఖర్చు నీకు తప్పినట్టే కదా. అన్నం వాళ్లే పెడతారు.. బట్టలు వాళ్లే ఇస్తారు.. నివాసం కూడా వాళ్లే చూసుకుంటారు.. పైగా చదువు చెబుతారు. ఇప్పుడు నీకొచ్చే ఆదాయంతో తమ్ముణ్ని అక్కను చదివిస్తే సరిపోతుంది" అన్నాను.**

**"కస్తూరి"కి ధన్యవాదాలు**

నేను ప్రభుత్వ టీచర్‌గా సెలెక్టయి రెండు సంవత్సరాలైంది. ఇంత వరకు నేను కేజీబీవీ విద్యార్థిని అన్న సంగతి చాలామందికి తెలీదు. ఇలా నన్ను వెతుక్కుంటూ వచ్చి ఇంటర్వ్యూ చేసి మరికొంతమందికి స్ఫూర్తినిస్తున్నారంటే చాలా ఆనందంగా ఉంది. కేజీబీవీలకు మరింతగా మంచి రోజులు వచ్చాయి. ఈ కస్తూరి పత్రిక, కస్తూర్బాగాంధీ బాలికా విద్యాలయాలు పది కాలాల పాటు వర్ధిల్లాలి. ■

# Dream of becoming POLICE fulfilled





***'Yes' whoever ask me I told them 'I become a Police'. I can't say correctly why I got interest on that Job. But, I am sure there is some influence of my brother in law Constable Harikrishna.***

My name is Saake Anjali. I am born to Ramanjaneyulu and Tulasamma, who are farmers at Bandameedapalli of Anantapuram district. I have an elder sister and younger brother.

In the year 2002, when I am five years old, my father enrolled me in a Mandal Parishad School in our village. I finished class 5 and then changed to Zilla Parishad School to study classes 6 and 7. But later, it became very difficult to continue education owing to financial pressures at home.

My sister was studying class 10 by that time and my father couldn't afford our education. Also, he wanted to educate my brother, which is why I chose to remain at home and go to work. My earnings helped my father not only to run the family of five members but also to encourage my sister and brother to get educated.

One fine day after almost a year, my Uncle came to visit us and felt sorry for my state. He advised my father to continue my education and elaborated about the facilities of KGBV. After speaking to my uncle about how KGBV helps girl children to pursue education at free of cost, my parents were very happy to join me in the institute.

At the time of joining in Peddavadaguru KGBV, I promised my father that I will secure a government job and help the family.

"The day I joined KGBV is the turning point of my life. I have never looked any

further and started to study with discipline. I passed class 10 examination with 9 grade points and I stood second in the school. Again, government came to my rescue in enabling me pursue higher education."

I was selected under the government's scheme 'Prajvalika', to get Intermediate education for free of cost at a private institute in Anantapuram. I completed MPC with 885 marks. Later, I joined Teacher Training so as to fulfill the dreams of my parents who want me to become a government teacher. However, I was keener on joining the police department. I was fond of police department and one of my cousins Hari Krishna was working as a Special party police constable at Anantapuram. He is an inspiration to me and ever since, I always wanted to become one among them. I spoke to my parents about my dream of becoming a police and they readily encouraged me.

The time for police recruitment has finally come and I did not delay a bit. I applied for it and started preparing for the test. Since I have been eyeing the post for a long time, I was physically prepared as well. I passed the preliminary exam and then gave my best in the 1600 meters running and long jump activities. After qualifying in the physical fitness round, I studied hard to crack the main written examination. With blessings from God and my parents, I cracked the exam finally and joined the training academy in Chittoor. Now, I am in the middle of finishing my nine-months training at the academy and I am glad to share my success story with you all. My training will complete by May, 2018. At the outset, I would like to remind that if not for KGBV, I wouldn't have become a police and fulfilled my dream.



***I didn't treated Anjali as my student but as a sister. I predict that she can achieve her goals. I am happy for remembering me even after become a Police Constable.***

Nazeemunnisa Begum, Hindi CRT,
KGBV, Peddavadaguru, Anantapuramu.

**"The day I joined KGBV is the turning point of my life. I have never looked any further and started to study with discipline."**

### Cannot forget the sparkle in my father's eyes

Now, my father comes to visit me often at the training academy. Whenever he comes, I can see him smile heartily and his eyes shine with pride. He has confidence in me and wants me to scale new heights.

### Strenuous Training

Training was a bit boring during the beginning but I got habituated now. It was tough and challenging but that is what I always wanted to endure, to become a police. I wake up at 4:30 in the morning and go for walking. After that, I go for running followed by a vigorous squad drill session. Later, weapon drill session will be held. After 8:30 am, indoor classes will commence. At 1:30 pm, they let us go for a lunch break and from 3 pm, until 6'o clock in the evening, we take part in outdoor activities. We relax after 6 pm.

### Would strive towards maintaining peace and security

Within my vested powers and duties, I would strive to maintain peace and stand up for security of the people as soon as I join the department after completing training. I will try to work for promoting rights for girls.

### Continue further education

Now that I fulfilled my dream of becoming a police, I will not neglect studies. I will pursue degree in distance mode and continue to reach higher positions.

### Help girl children get education

Due to financial problems and family issues, many girl children are forced to quit education. I will work towards sensitizing elders about educating their girl children and ensure that they are enrolled in KGBVs. I have so far joined a few students in KGBV and I feel happy if any of them possess higher positions.

### Thanks to Kasturi team

I don't know that I also an inspiration. Thanks to Kasturi team for coming all the way to take my interview. ◈

# పోలీస్ అవ్వాలనే కోరిక నెరవేరింది



*'అవును', చిన్నప్పటి నుంచి ఎవరు నన్ను అడిగినా 'పెద్దయ్యాక పోలీస్ అవుతానని' చెప్పేదాన్నంట. ఎందుకు ఆ ఉద్యోగం మీద  ఇష్టం కలిగిందో కరెక్టుగా చెప్పలేను. అయితే మా బావ హరికృష్ణ కానిస్టేబుల్ ప్రభావం కొంత ఉందనుకోవచ్చు.*

నా పేరు సాకే అంజలి. మాది అనంతపురం జిల్లాలోని బండమీద పల్లి. మా నాన్న పేరు రామాంజనేయులు. రైతు. పొలాల్లో పనులు చేసి మమ్మల్ని పోషించాడు. అమ్మ ఏమో తులసమ్మ. ఇంటిపట్టునే ఉంటుంది. నాకు అక్క, తమ్ముడు ఉన్నారు. మా ఇంట్లో నేను రెండో సంతానం.

2002లో అనుకుంటా.. నాకు అప్పుడు ఐదేళ్లు. మా నాన్న నన్ను ఊళ్లోనే ఉన్న మండల పరిషత్ స్కూల్లో వేశారు. అక్కడే ఐదో తరగతి వరకు చదివాను. తర్వాత మా ఊళ్లోనే ఉన్న జిల్లా పరిషత్ స్కూల్లో చేరాను. ఏడో తరగతి పూర్తవగానే ఇంట్లో జరుగుబాటు కష్టమైంది.

అప్పటికే అక్క పదో తరగతికి వచ్చింది. ఇక నన్నూ, అక్కను చదివించడం నాన్నకు కష్టమైంది. అందుకే నా చదువు మాన్పించాడు. ఇంట్లో పనులు చేసుకుంటూ ఉండిపోయాను. అక్క, తమ్ముడి చదువుకు ఇబ్బంది లేకుండా అన్ని పనులు చేసేదాన్ని.

అలా సంవత్సరం గడిచిపోయింది. మా పెదనాన్న ఒకసారి మా ఇంటికి వచ్చి మా అమ్మానాన్నలతో మాట్లాడుతూ నా చదువు గురించి విచారించాడు. నేను చదువు మానేశానని తెలిసి బాధ పడ్డాడు. ఎన్ని కష్టాలున్నా అమ్మాయిని చదివించాలని నాన్నకు సలహా ఇచ్చాడు. అంతేకాదు ఈ కేజీబీవీల గురించి కూడా నాన్నకు చెప్పింది ఆయనే.

కేజీబీవీల్లో పైసా ఖర్చు లేకుండా చక్కగా



అంజలిని నేను శిష్యురాలిలా చూడలేదు. చెల్లెలిగా భావించాను. ఆ అమ్మాయి అనుకున్నది సాధిస్తుందని నాకు ముందే తెలుసు. ఆ అమ్మాయి పోలీస్ కానిస్టేబుల్ ఉద్యోగానికి సెలక్టయి నన్ను మర్చిపోకుండా గుర్తుంచుకున్నందుకు సంతోషంగా ఉంది.

– నజీమున్నీసా బేగం, హిందీ సీఆర్‌టీ,
కేజీబీవీ, పెద్ద వడుగూరు, అనంతపురం.

చదివిస్తారని, తిండి బాధ లేదని చెప్పేసరికి నాన్న ఆలోచనలో పడ్డాడు. అప్పుడు నేనే అమ్మానాన్నలకు ధైర్యం చెప్పాను. బాగా చదువుకుని గవర్నమెంటు ఉద్యోగం చేస్తానని భరోసా ఇచ్చాను.

ఏమనుకున్నాడో ఏమో నాన్న నన్ను తీసుకెళ్లి పెద్దవడగూరు కేజీబీవీలో చేర్పించాడు. ఆ రోజు నా జీవితంలో మలుపు తిరిగిన రోజు. ఇక నేను వెనక్కి తిరిగి చూసుకోలేదు. నేను పదో తరగతి వరకు అక్కడే చదువుకున్నాను. 2012లో నాకు పదో తరగతిలో 9 గ్రేడ్ పాయింట్లు వచ్చాయి. ఆ కేజీబీవీలో నాది రెండో ప్లేస్. మంచి గ్రేడ్ రావడంతో మళ్లీ నన్ను ప్రభుత్వమే ఆదుకుంది.

'ప్రజ్వలిక' అనే పథకం కింద నన్ను సెలెక్ట్ చేసి అనంతపురం లోని ఓ ప్రయివేటు కాలేజీలో ఉచితంగా సీటు ఇప్పించింది. ఇంటర్లో ఎంపీసీ తీసుకుని 885 మార్కులతో పాసయ్యాను. ఇంటర్ తర్వాత టీచర్ ట్రైనింగ్ చేశాను. మా అమ్మానాన్నకేమో నన్ను టీచర్‌ని చేయాలని ఆశ. నాకేమో పోలీస్ కావాలని ఆశ.

'అవును', చిన్నప్పటి నుంచి ఎవరు నన్ను అడిగినా 'పెద్దయ్యాక పోలీస్ అవుతానని' చెప్పేదాన్నంట. ఎందుకు ఆ ఉద్యోగం మీద ఇష్టం కలిగిందో కరెక్టుగా చెప్పలేను. అయితే మా బావ హరికృష్ణ కానిస్టేబుల్ ప్రభావం కొంత ఉందనుకోవచ్చు. అనంతపురం సిటీలో స్పెషల్ పార్టీలో ఉన్నాడు. ఆయనే నాకు స్ఫూర్తి.

అమ్మానాన్నల కోరిక మేరకు టీచర్ ట్రైనింగ్ చేసినప్పటికీ పోలీస్ రిక్రూట్‌మెంట్ కోసం ఎదురుచూసేదాన్ని. ఆ టైం రానే వచ్చింది. గతేడాది చివర్లో పోలీస్ రిక్రూట్‌మెంట్ నోటిఫికేషన్ వచ్చింది. అప్లయ్ చేసి ప్రిలిమినరీలో పాసయ్యాను. పరుగుపందెం, లాంగ్‌జంప్ కోసం ముందుగానే సిద్ధం కావడంతో 1600 మీటర్ల రన్నింగ్, లాంగ్ జంప్‌లోనూ క్వాలిఫై అయ్యాను. బాగా చదివి రెండో దశలో నిర్వహించిన మెయిన్ పరీక్షల్లోనూ పాసయ్యాను. ఇక మిగిలింది పోలీస్ ట్రైనింగే.

చిత్తూరు జిల్లా కేంద్రంలోని 'పోలీస్ ట్రైనింగ్ సెంటర్'లో 9 నెలల ట్రైనింగ్ లో చేరాను.

> **ఆరోజు ఏ రోజో తెలియదు కానీ నా జీవితం కీలక మలుపు తిరిగిన రోజు. చదువు మానేసి ఇంట్లో వంట,వార్పు నేర్చుకుంటున్న నన్ను నాన్న కేజీబీవీలో చేర్చిన రోజు.**

ఈ ట్రైనింగ్‌లో ఉండగానే మీరొచ్చి నా ఇంటర్వ్యూ తీసుకుంటున్నారు. నాకు చాలా సంతోషంగా ఉంది. వచ్చే ఏడాది మే నెలాఖరుకు నా ట్రైనింగ్ పూర్తవుతుంది. కేజీబీవీ పుణ్యమాని నేను ఆ రోజు స్కూల్లో జాయినై చదువుకుని నేడు నాకిష్టమైన పోలీస్ ఉద్యోగంలో చేరగలిగాను.

**నాన్న కళ్లలో ఆనందం మరువలేను**

పోలీస్ ట్రైనింగ్‌లో ఉన్న నన్ను చూడ్డానికి అప్పుడప్పుడు నాన్న వస్తుంటాడు. ఆయన కళ్లలో ఆనందం ఎప్పుడూ మరువలేను. నాన్నకు నా మీద నమ్మకం ఎక్కువ. నేను ఇంకా మంచి స్థాయికి వెళ్లాలని కోరుకుంటాడు.

**ట్రైనింగ్ కష్టంగా ఉంది**

కొత్తలో ట్రైనింగ్‌లో బోర్ కొట్టింది. ఇప్పుడు అలవాటైపోయింది. పొద్దునే నాలుగున్నరకు లేవాలి. వాకింగ్ చేయాలి. ఐదున్నర నుంచి ఫాలింగ్ చేసి తర్వాత రన్నింగ్ చేయాలి. తర్వాత స్క్వాడ్ డ్రిల్ ఉంటుంది. ఆ తర్వాత వెపన్ డ్రిల్. ఉదయం 8:30 తర్వాత ఇండోర్ క్లాసులు ఉంటాయి. మధ్యాహ్నం ఒంటి గంటన్నరకు లంచ్ బ్రేక్. మళ్లీ 3 గంటల నుంచి 6 దాక అవుట్ డోర్ ట్రైనింగ్. సాయంత్రం 6 గంటలకు కొంత టైం దొరుకుతుంది.

**శాంతి భద్రతలు కాపాడతాను**

నా పరిధి మేరకు, నాకున్న అధికారాల మేరకు సమాజంలో శాంతి భద్రతలు కాపాడ్డానికి కృషి చేస్తాను. అలాగే ఆడపిల్లల హక్కులను కాపాడతాను.

**చదువు కొనసాగిస్తా**

కానిస్టేబుల్ ఉద్యోగం వచ్చింది కదా అని చదువు మాత్రం ఆపను. దూరవిద్య ద్వారా పై చదువులు చదువుతాను. పోలీస్ శాఖలోనే ఉన్నత స్థాయికి చేరుతాను.

**ఆడపిల్లలు చదువుకునేలా కృషి చేస్తా**

ఇళ్లలో ఆర్థిక పరిస్థితులు బాగాలేక, సరైన దారి తెలియక ఎంతో మంది బాలికలు చదువును మధ్యలోనే ఆపే స్తున్నారు. అలాంటి పిల్లలను కేజీబీవీల్లో చేరుస్తాను. ఇప్పటికే చాలా మందిని కేజీబీవీల్లో చేర్పించాను. ఆ పిల్లల్లో కొంత మందైనా ఉన్నత స్థానాలకు చేరితే సంతోషిస్తాను.

**కస్తూరి టీమ్‌కు ధన్యవాదాలు**

నేను కూడా ఒక స్ఫూర్తి అని నాకే తెలియదు. ఈ విషయాన్ని గుర్తించి ఇంత దూరం వచ్చి నన్ను ఇంటర్వ్యూ చేసినందుకు 'కస్తూరి' టీమ్‌కు ధన్యవాదాలు. ■




**State Project Office**
Sarva Shiksha Abhiyan, Andhra Pradesh
102/2, Vijayakrishna Towers (Nandanam)
Ibrahimpatnam (West), Ibrahimpatnam Mandal
Krishna Dist, Amaravati - 521456. Ph : 0866-2428599

spdapssapeshi@gmail.com
apssatsgmedia@gmail.com
apkgbvhyd@gmail.com

